

## బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

**జనం పవర్ , బెల్లంపల్లి, డిసెంబర్ 5:** పంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై చిలుముల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలను నిర్వహించారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు టీ అండర్ బ్రిడ్జి పై పోలీసు జాగిలం తో తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులను సోదాలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ఫలితాలు వెల్లడించే వరకు ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.



## నామినేషన్ పత్రాలను టీ ఈ పోల్ నందు వెంటనే నమోదు చేయాలి

### మంచిర్యాల సబ్ కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**జనం పవర్, జైపూర్, డిసెంబర్ 5 :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో మంచిర్యాల సబ్ కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య జైపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రమును ఆకస్మికంగా సందర్శించినారు. నామినేషన్ ప్రక్రియను పరిశీలించి నామినేషన్లను కేటాయించిన సమయంలోపల స్వీకరించాలని, స్వీకరించిన నామినేషన్ పత్రాలను ఎప్పటికప్పుడు టీ ఈ – పోల్ నందు నమోదు చేయాలని సూచించినారు. నామినేషన్ పత్రాల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఇట్టి పర్యటనలో సబ్ కలెక్టర్ వెంట ఎంపిడిఓ జి.సత్యనారాయణ , తహశీల్దార్ వనజ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు , ఆర్వో ప్రసాద్ , ఏఆర్వో సత్తయ్య , పంచాయతీ కార్యదర్శులు బి ఉదయ్ కుమార్, ఏ సత్యనారాయణ, టి శ్రీనివాస్,డి పావని, డి తిరుమల,జీపీ ఓ. రాజ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ ఏ. శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.



## దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మినహాయింపునివ్వాలి

**జనం పవర్ నంగునూరు డిసెంబర్05:** దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మరియు ఇతర అనివార్య పరిస్థితులు కలిగిన ఉద్యోగులకు స్థానిక ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ నాయకులు కోరారు. ఈ మేరకు సంస్థ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర శర్మ కలిసి శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, దివ్యాంగులు, ఆరు నెలల్లోపు ఉద్యోగ విరమణ చేయబోయేవారు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు మరియు ఇతర అనివార్య కారణాలు ఉన్నవారిని ఎన్నికల విధుల నుండి తప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. నాయకులు పేర్కొన్నట్లు, ఈ వర్గానికి మినహాయింపు ఇవ్వడం వలన వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు దెబ్బతినకుండా చూడవచ్చని అన్నారు. అధికారుల నుంచి సానుకూల స్పందన లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## బైండ్ల పంబాల-పోతరాజుల కొలుపుల నూతన కమిటీ ఏర్పాటు

**జనం పవర్, సిద్దిపేట డిసెంబర్ 05:** సిద్దిపేట, సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలకు చెందిన బైండ్ల పంబాల– పోతరాజుల శక్తి పూజారుల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గ్రామదేవతల పూజలు చేస్తూ తరతరాలుగా సంప్రదాయాలను కొనసాగిస్తున్న ఈ కళాకారులకు ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఉపాధి భరోసా లేదా ఆర్థిక సహాయం అందలేదని సమావేశంలో పూజారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, మాంకాలమ్మ, పెద్దమ్మ, నరసింహస్వామి, ఈదమ్మ, బంగారు మైసమ్మ, బొడ్రాయిల ప్రతిష్టలు, గ్రామదేవతల పూజలు నిర్వహించడం బైండ్ల పంబాల పూజారుల ప్రధాన వృత్తి. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే ఈ సంప్రదాయ సేవలకు తగిన పరిరక్షణ, ప్రోత్సాహం అందకపోవడం వల్ల వారు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని బాధ్యులు తెలిపారు. సమావేశంలో గౌరవాధ్యక్షుడు శ్రీ బైండ్ల సాయిలు మాట్లాడుతూ "గ్రామదేవతల పూజలు చేస్తూ ప్రజల విశ్వాసాలకు అండగా నిలుస్తున్న బైండ్ల పంబాల–పోతరాజుల కళాకారులకు ప్రభుత్వం కళాకారుల పింఛను, కమిటీ హాళ్ల నిర్మాణం వంటి సౌకర్యాలు తక్షణం అందించాలి," అని డిమాండ్ చేశారు. 25 మండలాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన బైండ్ల పంబాల పూజారులతో ఈ సమావేశం ఘనంగా జరిగింది. శక్తి పూజారుల వృత్తి పరిరక్షణ, జీవనోపాధి భద్రత కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. కళాకారులకు ప్రభుత్వ పింఛను మంజూరు చేయాలని ఈ సందర్భంగా సమగ్ర డిమాండ్ తెలిపారు.

## ఘనంగా మంత్రి దామోదర జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి జనం పవర్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలను జోగిపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి దామోదర్ హాజరయ్యారు. పట్టణ ంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం పబ్బతి హనుమాన్ చౌరస్తా వద్ద మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి దామోదర్ కట్ చేయగా, మంత్రికి శాలువాను కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేసి, గజమాలతో ఘనంగా సత్కరించారు. శ్రీ సాయి వెంకటేశ్వర అసుపత్రిలో డాక్టర్ మహిపాల్ ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేశారు. జోగిపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాగర్స్ సురక్ష అసుపత్రిని మంత్రి దామోదర ప్రారంభించారు. అనంతరం అందోలు కేజీబీవి పాఠశాలలో ఏర్పాటుచేసిన బర్త్‌డే వేడుకల్లో పాల్గొని విద్యార్థినీలతో కలిసి కేక్ కట్‌చేసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని మంత్రి ప్రారంభించి, జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్



ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్, జిల్లా నాయకులు ఉజ్వల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సీనియర్ న్యాయవాది కృష్ణ రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఎం.జగన్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్‌లు డెవిడ్, రాములు, మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, డి.శంకర్, పి.రేఖా ప్రవీణ్, నానినాగరాజ్, దుర్గేష్, చందర్, సత్యం, లక్ష్మణ్, శరత్‌బాబు, రామకృష్ణ, హరికృష్ణాగౌడ్, ప్రదీప్‌గౌడ్, గోహేర్ అలీ, అత్మకమిటీ డైరెక్టర్‌లు చిట్యాల మధు, ఖాలీద్, యాదయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను ఇబ్బందులుపెడితే ఊరుకోం

### ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు కాంపల్లి సమ్మయ్య

**జనం పవర్ , బెల్లంపల్లి, డిసెంబర్ 5:** కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోమని ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ శెట్టి నరేందర్ లు అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి లోని శాంతిఖని దానిపై నిర్వహించిన గేట్ మీటింగ్ లో వారు కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. గనిలో ఉత్పత్తిని తిరిగి ప్రారంభించేలా రాష్ట్ర కనీస వేతనాల సలహా మంత్రి చైర్మన్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో కృషి చేస్తున్నామని తెలిపారు. శాంతిఖని గనిలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. గత 30 రోజులుగా గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడానికి యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలే కారణమని ఆరోపించారు. ప్రస్తుతం జేఏఎంఎస్ సంస్థకు అప్పగించిన కాంట్రాక్టు ఒప్పందం పూర్తవుతున్న విషయం తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై యాజమాన్యం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గనిలో బెల్టు క్లీనింగ్ కూడా చేయలేని దుస్థితిలో యాజమాన్యం పనిచేస్తుందని, ఎక్కడి పంపులు అక్కడే నిలిచిపోయి రిపేర్లకు నోచుకోవడం లేదన్నారు. ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ దృష్టికి గని సమస్యలను తీసుకెళ్లినట్లు తెలిపారు. శాంతి ఖని గనిలో ఉత్పత్తి ప్రారంభించడానికి జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారని చెప్పారు. గనిలో ఉత్పత్తి జరగడంలేదని కార్మికులను యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం ఐ ఎన్ టి యు సి చూస్తూ ఊరుకోదని



చెప్పారు. కార్మికులపై అధిక పని భారాన్ని పెంచడం, అండర్ గ్రౌండ్ లో త్రాగు నీటి వసతి కల్పించకపోవడం, సెలవులు మంజూరు చేయడంలో ఇబ్బందులు చేయడం, పంపు ఆపరేటర్లకు రన్నింగ్ చార్జి రెస్టను ఇవ్వకపోవడం, పనివేళల్లో చెప్పకుండా షిఫ్ట్ లను మార్చే విధానాలను వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. గనిలో సమస్యలపై, బొగ్గు ఉత్పత్తికి ఏర్పడుతున్న ఆటంకాలపై గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా కు వివరించారు. దీనిపై గని మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గని భవిష్యత్తు కోసం ఐఎన్టీయూసీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, కార్మికులను వేధిస్తే సహించదని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ మందమరి ఏరియా కార్యదర్శి కె .ఓదెలు, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డి శంకర్ రావు, గని కార్యదర్శి దేవ రమేష్, అసిస్టెంట్ కార్యదర్శి అనిల్, నాయకులు సదానందం, పలకపాటి శ్రీనివాస్, కనకయ్య, శ్యామ్, బండారి మొండి, బి. మొగిలి కుదిరి తిరుపతి లు పాల్గొన్నారు.

## విఎన్ ఆశయాలను సాధించాలి

### వర్ధంతి సభ లో డబ్బికార్

**జనం పవర్ రిపోర్టర్ మిర్యాలగూడ డిసెంబర్ 5 :** అమరజీవి కామ్రేడ్ మల్లు వెంకట నరసింహ రెడ్డి ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వి ఎన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎర్రజెండా ఉద్యమ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ నిర్మాణం కోసం నిరంతరం పాటు పడ్డారని, కార్యకర్తలు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. భూసౌమ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద ప్రజల కోసం పని చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వన్ టౌన్



కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు పగిడోజు రామ్మూర్తి, రామచంద్ర, కోడిరెక్క మల్లయ్య, కోటిరెడ్డి, లక్ష్మీనారాయణ, అరుణ, కౌసల్య, బి ఎం నాయుడు, మంద రాజు, రామారావు, చారి,కృష్ణయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**జనం పవర్ రిపోర్టర్ మిర్యాలగూడ డిసెంబర్ 5 :** మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి తండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి పలువురు రాజీనామా చేసి శుక్రవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాదావత్ వనితా ప్రతాప్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు సమక్షంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీలు చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి మట్టపల్లి సైదయ్య



యాదవ్ చిట్టి లింగయ్య బిక్షం నాయక్ తరిగొప్పుల సైదులు శనబోయిన వీరయ్య దొండ రామరాజు భుక్య సేవా నాయక్ ప్రేమ్ నాయక్ పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే టెండర్ ప్రక్రియను కొనసాగించాలి

- కాంట్రాక్టర్లపై అధిక భారం పడకుండా చూడాలి
- సింగరేణి ఫారెస్ట్రీ శాఖకు అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి

**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం:** అటవీ విభాగంలో కాంట్రాక్టర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇటీవల నర్సరీ పనులకు సంబంధించిన కొత్త టెండర్ నోటిఫికేషన్ విడుదల పట్ల తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని సింగరేణి ఫారెస్ట్రీ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హానరబుల్ ప్రెసిడెంట్ పి.నరసింగరావు, ప్రెసిడెంట్ మారుతి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తాజాగా ప్రకటించిన నర్సరీ టెండర్‌లో, నర్సరీ పనుల్లో నిమగ్నమయ్యే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సిన నిబంధన విధించబడిందన్నారు. అయితే ప్రస్తుతం అటవీ విభాగం ఉపయోగిస్తున్న ఎఫ్ ఎస్ ఆర్ రేట్లు వ్యవసాయ కనీస వేతనాల ఆధారంగా ఉండటంతో ఈ రేట్లతో నర్సరీ పనులు నిర్వర్తించడం కాంట్రాక్టర్లకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. నర్సరీ కార్యకలాపాలు వ్యవసాయ రంగానికి సమానమైన స్వరూపం కలిగి ఉండటంతో డిస్ట్రిక్ట్ కలెక్టర్ నిర్ణయించిన వ్యవసాయ కనీస వేతనాలను అమలు చేయడం సముచితంగా ఉందన్నారు. ప్రస్తుత టెండర్‌లో పేర్కొన్న వేతనాలు అమలు చేస్తే వ్యయభారం అధికమై పనుల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తగిన ఈపీఎఫ్,



ఈఎస్ఐ, బోనస్ వంటి చట్టపరమైన ప్రయోజనాలను కలిపిన తరువాతే ఈ పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావడానికి ఆసక్తి చూపుతారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్లు తమ నిజమైన సమస్యలను పరిగణనలోకి తీసుకుని అటవీ విభాగం నర్సరీ టెండర్ నిబంధనలను వ్యవసాయ కనీస వేతనాలతో అనుగుణంగా సవరించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా టెండర్లలో ఎక్కువ పాల్గొనే అవకాశం ఉంటుందని తద్వారా నర్సరీ పనులు సమర్థవంతంగా నాణ్యతతో సాగుతాయని వారు పేర్కొన్నారు. టెండర్ షరతులను భౌతిక పరిస్థితులకు అనుగుణంగా, ప్రస్తుత రేట్లతో సరిపోని విధంగా ఉందని ఈ విషయంపై పునఃపరిశీలించాలని కోరారు. తద్వారా నర్సరీ పనులు నాణ్యతతో, నిరాటంకంగా సాగేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వస్తారని వారు స్పష్టం చేశారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఏ.ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పి.శివకృష్ణ, ట్రెజరర్ పి.సంపత్ కుమార్, సభ్యులు కేబీవి రాజు, కే.గంగాధర్, బి.శ్రీనివాసరావు, ఎస్.సత్యనారాయణ, జి.యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

**జనం పవర్, భీమారం, డిసెంబర్ 5 :** మంచిర్యాల జిల్లా భీమవరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న భీమారం సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి–తిరుపతి, గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా భీమారం గ్రామపంచా యతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అలకాటి భాగ్యలక్ష్మి–తిరుపతి శుక్రవారం రోజున భారీ ర్యాలీగా తరలివెల్లి, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి భాగ్యలక్ష్మి–తిరుపతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో పోటీ చేస్తున్నట్టు, భీమారం గ్రామ ప్రజలందరూ ఓటు వేసి గెలిపించగలరని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భీమారం గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## నెన్నల్ , మైలారం గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**జనం పవర్, బెల్లంపల్లి, డిసెంబర్ 5:** బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నెన్నల్ మండల కేంద్రంతో మైలారం గ్రామంలో శుక్రవారం రాత్రి బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ నేతృత్వంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలలో పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని నమ్మకం కలిగించడం, శాంతి భద్రతల పై భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఏసీబీ రవికుమార్ చెప్పారు. ఎన్నికలలో ఎలాంటి అక్రమాలు, డబ్బుల పంపిణీ, ఓటర్ల బెదిరింపులు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు నిరంతరం పెట్రోలింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి ఓటు విలువైందని, స్వేచ్ఛగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్, నెన్నల్ ఎస్సై ప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జనం పవర్ :** సంగారెడ్డి బైపాస్ వద్ద నిర్మించిన కోమల్ జనని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అధునాతన వైద్య సదుపాయాలతో, ప్రతీ విభాగంలో నైపుణ్యవంతమైన వైద్య బృందంతో ఆసుపత్రిని సిద్ధం చేసినట్లు యాజమాన్యం ఎమ్మెల్యేకు వివరించింది. సంభాషణలో మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ రంగం కూడా ఆరోగ్య సేవల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. "ఈ ఆసుపత్రి ప్రారంభంతో స్థానికులకు మెరుగైన వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి రానున్నాయి" అని తెలిపారు. ఎమ్మెల్యేకు ఆసుపత్రి నిర్వాహకులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, రాకేష్, నాయకులు జీవీ శ్రీనివాస్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వార్డు అభ్యర్థి సిపిఎం లో చేరిక

**జనం పవర్ రిపోర్టర్ మిర్యాలగూడ డిసెంబర్ 5 :** ప్రజలకు కోసం పనిచేసే నాయకులకు ప్రజలు అండగా నిలువాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మండలంలోని తక్కెలపాడు గ్రామంలో బి ఆర్ ఎస్ వార్డు అభ్యర్థి ఇద్దేబోయిన వెంకన్న శుక్రవారం సిపిఎం పార్టీలో చేరారు ఆయన్ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, నాగయ్య, నరసింహుల సోమయ్య, సోమయ్య, చితకల సువార్త, శేఖర్ గుండు నాగయ్య, వెంకటయ్య, చౌగాని లింగయ్య, రామయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం

**జనం పవర్, ఖానాపూర్ అర్బ, డిసెంబర్ 05:** కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం మండలంలోని బాదంపల్లి గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, జన్నారం రేంజ్ సిబ్బంది కలిసి అందిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం జన్నారం మండలంలోని బాదాంపల్లి రేవునుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న పెంచాల శ్రీనివాస్, బెడుద లావణ్య రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్టు జన్నారం ఎఫ్ఆర్ఓ తెలిపారు. వారు మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఇంధన్ పల్లి, తాళ్లపెట్, జన్నారం రేంజ్ స్టేషన్ బీట్ అటవీ ప్రాంతంలో ఈసిఓ సెన్సిటివ్ జోన్ లో అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో కలప అక్రమ రవాణా చేసే వారి పైన వన్య ప్రాణులను వేటాడే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ సెక్షన్, బీట్, అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

